సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మార్చి 30, 2019

**ఏప్రిల్ 1, 2019 నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖలుగా పనిచేయనున్న విజయా బ్యాంక్ మరియు దేనా బ్యాంక్ శాఖలు**

సెక్షన్ 9, బ్యాంకింగ్ కంపెనీస్ (అక్విజిషణ్ అండ్ ట్రాన్స్ఫర్ ఆఫ్ అండర్టేకింగ్స్) యాక్ట్, 1970 (5 ఆఫ్ 1970) మరియు సెక్షన్ 9, బ్యాంకింగ్ కంపెనీస్ (అక్విజిషణ్ అండ్ ట్రాన్స్ఫర్ ఆఫ్ అండర్టేకింగ్స్) యాక్ట్, 1980 (40 ఆఫ్ 1980) ల ప్రకారం విజయా బ్యాంక్ మరియు దేనా బ్యాంక్ లను బ్యాంక్ అఫ్ బరోడా లో విలీనంచేస్తూ భారత ప్రభుత్వం చే జారీ చేయబడ్డ, ది అమాల్గమేషణ్ అఫ్ విజయా బ్యాంక్ అండ్ దేనా బ్యాంక్ విత్ బ్యాంక్ అఫ్ బరోడా స్కీం, 2019 తేదీ జనవరి 2, 2019, ఆజ్ఞలను భారత గెజిట్ లోని ఎక్స్ ట్రార్డినరి పార్ట్-II సెక్షన్ 3-సబ్ సెక్షన్ (i) లో ప్రచురించడం జరిగింది. ఈ స్కీం ఏప్రిల్ 2019 నెల 1 వ రోజు నుంచి అమలులోకి వస్తుంది.

పర్యవసానంగా, విజయా బ్యాంక్ మరియు దేనా బ్యాంక్ యొక్క అన్ని శాఖలు ఏప్రిల్ 1, 2019 నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క శాఖలుగా పనిచేస్తాయి. విజయా బ్యాంక్ మరియు దేనా బ్యాంక్ డిపాజిటర్లతో సహా వారి ఖాతాదార్లను ఏప్రిల్ 1, 2019 నుండి బ్యాంక్ అఫ్ బరోడా ఖాతాదార్లగా పరిగణించబడతారు.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన : 2018-2019/2329**